రీవాల్యూయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 22: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యూయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ లాంగ్వేజెస్, ఎంఏ లాంగ్వేజెస్, ఓఎల్‌సీసీ, పీడీసీ తదితర కోర్సుల రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామన్నారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.500 చొప్పున చెల్లించి, ఈ నెల 26లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుముతో 30వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 30 లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania. ac.inలో చూసుకోవచ్చన్నారు.

నకలు పొందేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఏ లాంగ్వేజెస్ కోర్సుల పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల మొదటి, రెండో సంవత్సరం బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామన్నారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1,000 చొప్పున చెల్లించి ఈ నెల 26 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ఫలితాలపై చాలెంజ్ వాల్యూయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.10 వేల చొప్పున చెల్లించి ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

ఎన్టీఆర్‌నగర్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

మహిళలతో కలిసి చాయ్ తాగుతున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

కాలనీల అభివృద్ధే లక్ష్యం

- ఎన్టీఆర్‌నగర్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు కృషి
- ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశాం.. ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి
- ఎన్టీఆర్‌నగర్ పర్యటనలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ఆర్కేపురం, జూలై 22: ఎన్టీఆర్‌నగర్ ఫేజ్-3లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్ ఫేజ్-3లో పర్యటించి స్థానికంగా నెలకొన్న సమస్యలను బస్తీవాసులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా డ్రైనేజీ, తాగునీరు, రోడ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాలనీవాసులు తన దృష్టికి తీసుకొచ్చిన ఎల్ఈడీ వీధిదీపాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, పార్కు అభివృద్ధి పనులు, ఓపెన్ జిమ్ పరికరాలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, ఓపెన్ డ్రైనేజీ పనులు, ఫుట్‌పాత్‌ల నిర్మాణం, ఎస్‌టీపీ ప్లాంట్ పనులు, ఎస్‌డబ్ల్యూడీ పనులు, ఎస్‌ఎన్‌డీప